పత్రికాప్రకటన కాకినాడ ఫిబ్రవరి 15,2019.

కాలను గుణమైన వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా తదితర జ్వరాలు ప్రబలకుండ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టరు-2 సిహెచ్.సత్తిబాబు తెలిపారు. శుక్రవారం నాడు కాకినాడ కలక్టరేట్ లో జాయింట్కలక్టర్-2 ఛాంబర్ లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డెంగ్యూ, చికెన్ గున్యా, కీటక జనిత వ్యాదుల నివారణపై జిల్లా సమన్వయ కమీటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జెసి-2 మాట్లాడుతూ దోమలవల్ల ప్రబలే రోగాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. దోమల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్ చేయాలని మలేరియా అధికారిని జెసి-2 ఆదేశించారు. ప్రవేట్ ఆసుపత్రుల్లో వచ్చిన కేసులు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, తదితర వైరల్ జ్వరాలు వచ్చినపుడు రోగి నుండి రక్తనమూనాలు సేకరించి, పాజిటివ్ కేసులుకు వెంటనే సత్వర వైద్యసేవలు అందజేయాలని ఆయన సూచించారు. పాఠశాల విద్యార్థులకు దోమలు కుట్టడం వల్ల వచ్చే వ్యాధులు నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని, వారి ద్వారా వారి తల్లిదండ్రులకు అవగాహన వస్తుందని డిఇఓ ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటిలో దోమలు గ్రుడ్లు పెట్టడం వలన దోమలు ప్రబలే అవకాశముందని వీటి నివారణకు గుంబుజియా చేపలను పంపిణీ చేయాలని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టరుకు జెసి-2 సత్తిబాబు సూచించారు. పరిసరాల పరిశుభ్రత చేయించాలని స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని డిపిఓ, మున్సిపల్ కమీషనర్లకు ఆయన ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా పంచాయితీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. పైపులైన్ల లీకేజీలు వుంటే వెంటనే వాటిని గుర్తించి బాగు చేయించాలన్నారు. అంగన్ వాడీ కార్యకర్తలు నీటి తొట్టేలు వారానికి ఒకసారి నాచులేకుండ పరిశుభ్రపరచాలని కూలర్స్,టైల్స్, ఓవర్ హెడ్ ట్యాంక్ శుభ్రపరచాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతిశుక్రవారం డ్రైడే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. పరిసరాలలో నీరు నిల్వ లేకుండ చూడాలని, మలాథియాన్ మందు ఫాగింగ్ చేసి దోమలను నివారించటానికి జిల్లా మలేరియా అధికారి చర్యలు చేపట్టాలని జెసి-2 తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.టిఎస్ఆర్ మూర్తి, డిసిహెచ్ ఎస్ డా.రమేష్కిషోర్, టిబి కంట్రోల్ అధికారి డా. ఎన్.ప్రసన్నకుమార్, మత్స్యశాఖ జెడి శ్రీనివాసరావు, ఎస్.ఇ ఆర్ డబ్ల్యూఎస్ సిహెచ్.అప్పారావు, విద్యాశాఖ, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)